# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 21.04.2021

# విపత్తును ఆదుకొనే విధంగా లేని ప్రధాని మోడీ ప్రసంగం
# మాటలే తప్ప చేతలు లేని మోడీ ప్రసంగం

కోవిడ్ పరిస్థితిపై ప్రధాన మంత్రి గారి నిన్నటి ప్రసంగం దేశ ప్రజలకు ఎలాంటి విశ్వాసం, మానోధైర్యం కల్గించలేదు. వారి ప్రసంగం ఆద్యంతం రాష్ట్రాలకు కొన్ని సూచనలు మరియు వ్యాక్సిన్ ఉత్పత్తికి సంబంధించి సాగిందే తప్ప అందులో దేశ వ్యాప్తంగా కరోనా కట్టడి, వలస కార్మికులను అదుకోవడం మరియు ఉపాధి కోల్పోయిన వారిని ఆదుకునే అంశాలు మచ్చుకైనా లేవు. మొదటి దశ ఉధృతి తగ్గిన తర్వాత దేశ స్థాయిలో కేంద్రం తీసుకోవలిసిన చర్యలు, జాగ్రత్తలు తీసుకోకపోగ కరోనాను అరికట్టాం, మా దేశం ఔషధ బంధాగారం, మా ప్రజలను రక్షించుకున్నామంటూ గొప్పలు చెప్పుకోవడానికే పరిమితమైనారు తప్ప వివిధ రకాల స్ట్రేయిన్స్ దేశంలో వస్తున్న సందర్భంగా తీసుకోవల్సిన కనీస చర్యలు దేశ స్థాయిలో తీసుకోకపోవడం వలన సెంకడ్ వేవ్ మొదటి దశకంటే తీవ్రంగా విజృంబిస్తూ రోజు వారీ కోవిడ్ బాధితులు 3లక్షలకు పెరుగగా, మరణాలు రోజుకు 1500 నుండి 2200 వరకు పెరిగాయి. మహమ్మారి నియత్రణ భాధ్యతను రాష్ట్రాలపైకి నెట్టివేసి కేంద్రం తన భాధ్యతలనుండి వైదొలగడం శోచనీయం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం డబ్ల్యుహెచ్ఓ కొవిడ్ మాన్యువల్‌ను మన దేశంలో వర్తింప చేయడంతో పాటు కోవిడ్ విపత్తును ఎదుర్కొవడం రాష్ట్రాలకు వదిలిపెట్టకుండా జాతీయ విపత్తుగా అన్ని రాష్ట్రాలను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి మహమ్మారిని మట్టుపెట్టాలని సీపీఐ(ఎం) కేంద్రాన్ని కోరుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమేరకు కేంద్రంపై వత్తిడి తెవాలని కోరుతోంది.

ప్రపంపచంలోని అనేక దేశాల కేంద్ర ప్రభుత్వాలే ఈ విపత్తులో ప్రజలను అదుకుంటున్నవి. ప్రజలందరికీ ఉచిత టీకాలతో పాటు వారికి ఆర్థిక సహాయాన్ని మరియు పూర్తి స్థాయిలో వైద్యాన్ని అందిస్తున్నాయి. మన దేశంలో కోవిడ్ మొదటి దశలో పేదలకు కొన్ని ఆహార దాన్యాలు, రెండు నెలలు మత్రమే డబ్బులు వేసి చేతులు దులుపుకున్నారు. పూర్తి స్థాయిలో పేదలను ఆదుకోలేదు. ప్రస్తుతం కోవిడ్ రెండొ దశ విజృంభణ సందర్భంగా ఆక్సిజన్, మందులు, శానిటైజషన్ బెడ్లు, వ్యాక్సిన్లు, డాక్టర్లు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరోనా వల్ల కొన్ని రాష్ట్రాలు లాక్‌డౌన్, మరికొన్ని రాష్ట్రాలు రాత్రి కర్ఫ్యూలు పెట్టడంతో పేదలు పనులు లేక పస్తులుంటున్నారు. కోవిడ్‌ను అరికట్టడానికి కేంద్రం సకల చర్యలు తీసుకోవడంతో పాటు అందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వాలి. ప్రతి రేషన్‌కార్డు హోల్డర్‌కు 6 నెలల పాటు ప్రతి నెల రూ. 7500నగదు, 25 కిలోల బియ్యాన్ని ఉచితంగా అందచేయాలి. దేశంలో ఆహార నిల్వలు కోట్లటన్నులు ఉన్నాయి. వాటిని ముక్కబెట్టి ఎలుకలకు, పందులకు పెట్టకుండా ప్రజలకు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) కేంద్రాన్ని డిమాండ్ చేసున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి